సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,31 డిశంబర్ 2023

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి కారుమూరి

పాలకొల్లు,మేజర్‌న్యూస్:పట్టణంలోబ్రాడీపేట బెత్లహేంపేటహౌసింగ్ బోర్డ్ కాలనీలో నూతన వాటర్ ట్యాంక్‌ప్రారంభోత్సవంజరిగింది,ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పౌర సరఫరా,వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు,రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్‌నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు పాల్గొన్నారు,గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొని ప్రారంభించారు, ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ వచ్చే వేసవికాలానికి బెత్లెహేంపేట, హౌసింగ్ బోర్డ్ కాలనీ నివాసితులకు నీటి ఎద్దడి లేకుండా మంచినీరు అందించేందుకు ఈరెండు ట్యాంకులుఎంతో ఉపయోగపడతాయని అన్నారు

అలాగేగుడాల గోపి జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. పాలకొల్లు నియోజకవర్గం నూతన వైఎస్‌ఆర్‌సిపిపార్టీ కార్యాలయాన్ని, మంత్రికారుమూరి నాగేశ్వరరావు, ముదునూరి ప్రసాద్ రాజులు

ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబెర్ చెల్లె ఆనంద్ ప్రకాష్ , మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ, పాలకొల్లు అధ్యక్షులు చందాక సత్తిబాబు ,మాజీ ఏఎంసీ చైర్మన్ సాలనరసయ్య ,రాష్ట్ర మహిళా సెక్రెటరీ మద్దా చంద్రకళ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుకూరి కుమార దత్తాత్రేయ వర్మ,జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయిడు,మొదలగు జిల్లా మండలం నియోజకవర్గం పాలకొల్లు వార్డ్ ఇంచార్జు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవరత్నాల అమలు,స్పందనలో

రాష్ట్రంలో ఏలూరు జిల్లా టాప్

ప్రధానమంత్రి ఆరోగ్య సురక్ష, ఆయిల్ ఫామ్, కోకో సాగులో దేశంలోనే అగ్రస్థానం
పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వెల్లడి

ఏలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల కార్యక్రమాల అమలులో ఏలూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో ముందుస్థాయిలో ఉందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు.స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో శనివారం జిల్లా అధికారులతో కలిసి పాత్రికేయుల సమావేశంలో జిల్లాలో అమలు జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో 70శాతంసంతృప్తికర స్థాయిలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచిందన్నారు.ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగాపంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ, పంటలభీమాద్వారా ఆదుకుంటున్నామన్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్లో 30 వేల669 మంది రైతుల నుండి 461 కోట్ల రూపాయల విలువైన 2.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుభరోసాకేంద్రాలద్వారాకొనుగోలు చేశామన్నారు. 78 లక్షల గొనె సంచులను రైతులకు అందించామని, ధాన్యం రవాణాకు 17వేల వాహనాలు వినియోగించామన్నారు. తూఫాన్ సమయంలో రైతులకు ఇబ్బంది కలగకుండా ఆఫ్ లైన్‌లో ధాన్యంకొనుగోలు చేశామన్నారు. ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ విధానంలో రైతులకు నాబార్డ్ సహకారంతో 75 శాతంలో పంటల సేకరణ, స్టోరేజ్ గోడౌన్‌ల నిర్మాణానికి రుణాలుగా అందించామన్నారు.మనబడినాడు-నేడు కార్యక్రమం కింద మొదటి విడతలో 883 ప్రభుత్వ పాఠశాలలు, రెండవ విడతలో 697 పాఠశాలలు, 1012 అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేశామని, విద్యార్థినీ విద్యార్థులకు 33 వేల ట్యాబ్ లను అందించామన్నారు. జిల్లాలోని 9271 మంది రైతులకు 11వేల700ఎకరాలఅసైన్మెంట్‌భూములపై రైతులకు శాశ్వత హక్కు కల్పించామన్నారు. ఆరోగ్యశ్రీ లో వైద్య సేవల పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయల వరకు పెంచిందని,ఈ పథకాన్ని ప్రజలందరికీ అందించేందుకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రధానమంత్రి ఆరోగ్య సురక్ష పథకం అమలులో దేశంలోనే మన జిల్లా రెండవ స్థానంలో ఉందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఇంటికి అందించామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో దీర్ఘకాలికవ్యాధులు,సస్త్రచికిత్సలు అందించవలసిన వారిని గుర్తించి, వారికి వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స అందిస్తున్నామన్నారు. వైద్య సేవలందించడంలో నూజివీడు ఏరియా ఆసుపత్రి ఉత్తమ ఆసుపత్రిగాను, జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి కాయకల్ప అవార్డు కు ఎంపికయ్యాయని కలెక్టర్ చెప్పారు.ఆయిల్ పామ్ ఉత్పత్తిలో జాతీయ స్థాయిలో మన జిల్లా ప్రథమ స్థానంలో ఉందని,, పాల ఉత్పత్తిలో మన జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. జిల్లాలో 2.78 లక్షల మందికి నెలకు 84 కోట్ల రూపాయలు చొప్పున14రకాలసామజికపెన్షన్లు అందిస్తున్నామని, జనవరి, 2024 నుండి సామజిక పెన్షన్ ను 2750 నుండి 3వేలరూపాయలకు పెంచి అందిస్తామన్నారు. మహిళా సాధికారతకు జిల్లాలో పెద్ద పీట వేస్తున్నామని, 19 వేల 420 డ్వాక్రా సంఘాలకు 1485 కోట్ల రూపాయలు రుణాలుగా అందించామన్నారు. జగనన్న తోడు పథకంలో 10 వేల మంది లబ్దిదారులకు 10కోట్ల రూపాయలు,కళ్యాణమస్తు కార్యక్రమంలో 1380 మందికి10కోట్ల రూపాయలు చేయూత పథకం కింద 1.16 లక్షల మంది లబ్దిదారులకు 218 కోట్ల రూపాయలు, ఉన్నతి పథకం కింద 1200 మందికి 14 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, వడ్డీ లేని ఋణం కింద 3లక్షల రూపాయల విలువైన ఆటోలను మహిళలకు అందించామన్నారు. స్త్రీ నిధి పథకంలో 39 వేల 600 మందికి 52 కోట్ల రూపాయలు అంతర్గత రుణాలుగా అందించామన్నారు. వై.ఎస్.ఆర్. భీమా పథకం కింద ఇంటి పెద్దను కోల్పోయిన 41 కుటుంబాలకు 2 కోట్ల రూపాయలు భీమా సొమ్ముగా అందించామన్నారు.

జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ జిల్లాలోని 664 గ్రామాలకు గానురీ సర్వే కార్యక్రమం మొదటి విడతలో 82 గ్రామాలూ, రెండవ విడతలో 77 గ్రామాలలో పూర్తి అయిందన్నారు. మూడవ విడతలో ఇప్పటి వరకు 35 గ్రామంలో పూర్తి అయిందని, మరో నెలరోజులలో60 గ్రామాలలో పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో ఇంతవరకు 2.43 లక్షల ఎకరాలలో రీసర్వే కార్యక్రమం పూర్తి చేశామన్నారు. పంచాయతీల్లో స్వమిత్ర కార్యక్రమం ద్వారా సర్వే కార్యక్రమం చేపట్టామన్నారు. జిల్లాలో 11 వేల716 ఎకరాల భూమిని 22 ఏ నుండి తొలగించమని, దీనికరణంగా 9172 మంది లబ్ది పొందారన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో 1.44 లక్షల మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ, డిఆర్‌ఓ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు

వేగవంతం చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశం

భీమవరం,మేజర్‌న్యూస్ : పేదల గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గృహ నిర్మాణాల పురోగతిపై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణాల్లో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆమె ఆదేశించారు. వివిధ దశల్లో ఉన్న గృహ నిర్మాణాల ప్రగతిలో మెరుగైన ఫలితాలు కనబరచాలన్నారు. లేఔట్లలో లెవెలింగ్, విద్యుత్, అప్రోచ్ రహదారులు, డ్రైనేజ్, మంచినీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ఇంకా లబ్ధిదారులు నిర్మాణాలు పెట్టని వారినికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వారికి అవగాహన కల్పించి నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలన్నారు. అప్పటికి లబ్ధిదారులు గృహ నిర్మాణాల్లో చొరవ చూపకపోతే అర్హత కలిగి నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు అవకాశంకల్పించాలనిఆమెఅన్నారు.ఈ సమావేశంలో భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు బి.శ్రీనివాసులు రాజు, అచ్యుత్ అంబరీష్, బి.శ్రీనివాసులు రాజు, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, గృహ నిర్మాణ శాఖ పీడి డాక్టర్ ఆర్సీ ఆనంద్ కుమార్, డిఈ రమణ, ల్యాండ్ సూపర్డెంట్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'చాట్రాతి' కుటుంబానికి

కరాటం రాంబాబు పరామర్శ

టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ : టి.నర్సాపురం మాజీ సర్పంచ్, మాజీ సొసైటీ అధ్యక్షులు చాట్రాతి శేషగిరిరావు మృతి తీరనిలోటని, ఆయన చాలా మంచి మనిషి అని డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు అన్నారు.శనివారంచాట్రాతి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వర్గాలు, పార్టీలతో సంబంధం లేకుండా రాజకీయ వ్యవహారం చేశారని, అందరిని కలుపుకొని వెళ్లే వారని పేర్కొన్నారు. చాట్రాతి శేషగిరిరావు కుటుంబ సభ్యులను కలిసి ఆయన తమ్ముడు యుగంధర్‌ని పరామర్శించి, ధైర్యం చెప్పి ఓదార్చారు. కరాటం రాంబాబు పర్యటనలో కనుమత రెడ్డి శ్రీనివాసరెడ్డి వైసిపి నాయకులు పిన్నమనేని చక్రవర్తి,వైసిపి జిల్లాఆర్ఎంపీ డాక్టర్ సెల్ అధ్యక్షుడు కటారి సీతారాంబాబు, తదితరులు ఉన్నారు.

పిఎంఇజిపి లబ్దిదారులకు రుణాలు మంజూరు

- 26 పరిశ్రమలకు 1.50 కోట్ల రూపాయల రాయితీ మంజూరు

ఏలూరు,మేజర్‌న్యూస్ : పిఎంఇజిపి లబ్దిదారుల దరఖాస్తులను తిరస్కరించకుండా రుణాలు మంజూరుచేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో బ్యాంకర్లు సమన్వయము చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ బ్యాంకర్లకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ హాలులో శనివారం జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు మంజూరుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , అందుకు తగినవిధంగాఅధికారులు,బ్యాంకర్లుచర్యలు తీసుకోవాలన్నారు. పిఎంఇజిపి లబ్దిదారులకు సంబందించిన 438 దరఖాసులను రుణాలు అందించేందుకు బ్యాంకర్లకు పంపించగా, వాటిలో 171 దరఖాస్తులను వివిధ కారణాలతో బ్యాంకర్లు తిరస్కరించడం, మరో 177దరఖాస్తులు పెండింగ్‌లో ఉండడంపై కలెక్టర్ స్పందిస్తూ దరఖాస్తులో ఏమైనా లోటుపాట్లుఉంటెవాటినిసరిదిద్దుకునేలా ధరఖాస్తుదారులు తెలియజేయాలన్నారు. అదేవిదంగా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయము చేసుకుని, లోటుపాట్లు సరిచేసి రుణాలు మంజూరు చేయాలనీ బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పారిశ్రామికాభివృద్ధికి అమలుచేసున్నపథకాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, దరఖాస్తు విధానం, తదితర అంశాలపై జిల్లా పరిశ్రమల కేంద్రం మరియు గ్రామ స్థాయిలో కూడా కలిగేలా ఫ్లెక్సీలు ద్వారా అవగాహన కలిగించాలని జిల్లా పరిశ్రమల కెంరం జనరల్ మేనేజర్ ఆదిశేషు ను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటుకు సింగే విండో పథకం ద్వారా 271 దరఖాస్తులు అందగా , వాటిలో 255 దరఖాస్తులు వివిధ శాఖల ద్వారా ఆమోదించడం జరిగిందన్నారు.మిగిలినదరఖాస్తులనుకూడానిర్దేశించిన సమయం లోగా ఆమోదించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రాంతం లోనిఎకోసెన్సిటివ్ జోన్ బయట కాలుష్యం లేని పరిశ్రమల స్థాపనకు ఆ ప్రాంతంలోని యువతకు అవగాహన కలిగించి, ఆ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికిచర్యలుతీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పారిశ్రామికఅభివృద్ధిపాలసీకింద జిల్లాలోని 26 ఎంఎస్ఎంఈ, వై.ఎస్.ఆర్. బడుగు వికాసం యూనిట్లకు కోటి 50 లక్షల రూపాయల వివిధ ప్రోత్సాహకాలను మంజూరు చేస్తూ సమావేశం తీర్మానించింది.జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు, ఎపిఐఐసి జెడ్ఎం బాబ్జి, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు, డిపిఓ టి.విశ్వనాథ్‌శ్రీనివాస్,ఎల్‌డిఎం నీలాద్రి, ఉప రవాణా కమిషర్‌శాంతికుమారి,కాలుష్య నియంత్రణ మండలి అధికారి రమేష్ కుమార్,ఏలూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ బాపిరాజు, డిటిసిపి అధికారి చంద్రశేఖర్, పరిశ్రమల శాఖ ఏడి సుమధురవాణి, తదితరులు పాల్గొన్నారు.

జననేత ఎమ్మెల్యే ఆళ్లనాని

ఏలూరు, మేజర్ న్యూస్: మాజీ డిప్యూటీ సీఎం,ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని) పేదల పెన్నిధి అని, ప్రజా నేత అని, ఆయన రాజకీయ జీవితచరిత్ర పుస్తక ఆవిష్కరణ త్వరలో జరుగు తుందని జాతీయ ఎస్సీ నేత డాక్టర్ పొలిమేర హరి కృష్ణ వెల్లడించారు. 45 డివిజన్ ఎస్‌డిఎ చర్చి నందుఆళ్ళనాని జన్మదిన వేడుక హరికృష్ణ మిత్రబృందం ఘనంగా నిర్వహించింది.

ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ రెండు పదుల వయసులోనే రాజకీయ రంగ ప్రవేశం చేసి, మూడుపదుల వయసులో శాసనసభ్యునిగా, నాలుగు పదుల వయసులో డిప్యూటీ సీఎం గా,ఆరోగ్యశాఖ మంత్రిగా ఏకకాలంలో ఏలూరు శాసనసభ నుంచి ఆరు పదవులు నిర్వహించిన ఏకైక నాయకుడు నాని అని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రాజకీయాలకు ఆయన ఒక చరిత్రఅని చెప్పారు. బర్త్ డే కేక్ కట్ చేసి నానికి శుభాకాంక్షలు తెలియజేసి ప్రార్థనలు జరిపారు .అనంతరం కొంతమంది వితంతువులకు చీరలు పంచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత క్రైస్తవ నాయకులు సొంగ మధుసూదన్ రావు, చర్చి పాస్టర్ వై. జాకబ్, సంఘ పెద్దలు పి. శ్రీనివాసరావు, ఎన్ శ్యాంబాబు, వై.మోహన్, పి.అప్పారావు, వై.రత్నరాజు చింతాటి వెంకీ తదితరులు పాల్గొన్నారు.

ప.గో. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

సోమవారం స్పందన రద్దు

భీమవరం,మేజర్ న్యూస్: నూతన సంవత్సరం నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి విచ్చేసే అర్జీదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అర్జీదారులు ఎవరు ఇతర ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కి సోమవారం రావద్దని ఆమె సూచించారు.జిల్లా ప్రజలందరికి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలనికోరారు.రాగద్వేషాలు, భేదాభిప్రాయాలకు అతీతంగాఅందరూ ఐక్యంగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలతో ప్రజలు ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

2 వేల తుపాను బాధిత కుటుంబాలకు

సోషల్ సర్వీస్ సెంటర్ ఆపన్న హస్తం

రూ.23 లక్షల విలువైన నిత్యవసరాలు,షెల్టర్ కిట్లు గల వాహనాన్ని ప్రారంభించిన బిషప్

ఏలూరు, మేజర్‌న్యూస్:సమాజంలో సాటివారిని ఆదుకోవాలన్న యేసుక్రీస్తు బోధనలకు అనుగుణంగా ఆపదలో ఉన్నవారికి సాంఘిక సేవా కేంద్రం (సోషల్ సర్వీస్ సెంటర్)ఆపన్నహస్తంఅందిస్తోందని ఏలూరు కథోలిక పీఠాధిపతి, సాంఘిక సేవా కేంద్రం ఛైర్మన్ మోస్ట్ రెవరెండ్ బిషప్ జయరావుపొలిమేర పేర్కొన్నారు.ఏలూరు కథోలికపీఠం ఆధ్వర్యంలో ఏలూరులోని బిషప్ హౌస్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న సాంఘికసేవాకేంద్రం ప్రతి ఏటా ఎంతోమందిఅభాగ్యులకు చేయూత నందిస్తోంది. అటుప్రకృతి వైఫరీత్యాల సమయంలోనూ,ఇటుఆర్థికంగా వెనుకబడినవారికి విద్య, వైద్యం వంటి సౌకర్యాలు కల్పించడంలోనూ సాంఘిక సేవా కేంద్రం సేవలు నిరుపమానమనే చెప్పాలి. ఇటీవల మిచౌంగ్ తుఫాను వల్ల వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా కోనసీమ, ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాలో ఎంతోమంది నష్టపోయారు. ముఖ్యంగా పేద కుటుంబాలు సర్వం కోల్పోయి, సహాయం కోసం ఎదురుచూస్తున్నాయనే చెప్పాలి. అటువంటి వారిని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో సాంఘిక సేవా కేంద్రం దాదాపు 23 లక్షల రూపాయల విలువైన 3,500 దుప్పట్లు, 2వేల కుటుంబాలకు సరిపడే నిత్యావసర సరుకులను, షెల్టర్ కిట్స్ ను పంపిణీ చేయాలని నిర్ణయించింది. వీటిని ఆయా ప్రాంతాలకు తరలించేందుకు బయలుదేరిన వాహనాలను ఏలూరు బిషప్ హౌస్‌లో పీఠాధిపతిమోస్ట్ రెవరెండ్ జయరావు పొలిమేర జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1978 నుంచి సాంఘిక సేవా కేంద్రం సేవలందిస్తోందని చెప్పారు. భవిష్యత్‌లో కూడా ఆపదలో ఉన్నవారికి స్నేహ హస్తం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సాంఘిక సేవా కేంద్రం డైరెక్టర్ తాతపూడి ఇమ్మానుయేల్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు తమసంస్థ ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాధర్ మైఖేల్,పాధర్‌జోజప్ప,పాధర్ఎస్.టిస్టీఫెన్,పాధర్ ఎన్.స్టీఫెన్, పాధర్ చైతన్య, పాధర్ రాకేష్,డాక్టర్ ఎన్. కృపానందం,జక్కులబెనర్జీ, కొయ్య గర్లశ్యామ్,కె.మథ్యూ, ఎన్.వీరాస్వామి, టి.బాలస్వామి, కె.ప్రభుదాసు, కె.తంబి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టిడిపి ముస్లిం మైనారిటీ నేత ఖాన్

కైకలూరు, మేజర్న్యూస్: జగనన్న జన రంజిక పాలన ఆయన ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితుడై వైసీపీలో చేరిక ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ రఫీ ఆధ్వర్యంలో కైకలూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఆసాని ఖాన్ ఈరోజు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. వైసిపి కండువా కప్పి స్వాగతించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలన పట్ల పార్టీలకు అతీతంగా యువత ఆకర్షితులవుతున్నట్టు చేరికలు స్పష్టం చేస్తున్నాయని దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి %ఉ% వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్ , షేక్ ము సా, నయీమ్, వైయస్సార్ భాష , అలీ%శీ% , తదితరులు పాల్గొన్నారు

రామన్నగూడెంలో ఆడుదాం ఆంధ్ర పోటీలు

ద్వారకాతిరుమల, మేజర్న్యూస్: మండలంలోని రామన్నగుడెం గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్నబాబు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పేరుతో నిర్వహించనున్నక్రీడా సంబరాలు చక్కటి స్ఫూర్తిని నింపేలా సాగాలని ఆయన అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ ఉన్న క్రీడాకారులనువెలికి తీయడానికి ఇవి ఉపయోగపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు,కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్లస్థలాలకు 163 దరఖాస్తులు

జనవరి 6 లోగా ఆన్ లైన్ చేసుకోవాలి
జిల్లాస్థాయి హౌసింగ్ కమిటీ సమావేశంలో
జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల కోసం ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకు 163 ధరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన జర్నలిస్టులకు జిల్లాస్థాయి హౌసింగ్ కమిటీ సమావేశంలో జర్నలిస్టుల హౌసింగ్ స్కీమ్ విధివిధానాలపై సమీక్షించారు.
జిల్లాలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ 2023 సంవత్సరంలో అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కోసం ధరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం జి.వో. నెం. 535 జారీ చేసిందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం భూమిని పరిశీలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఏలూరుకు సంబంధించి 3,4 ప్రాంతాల్లో రోడ్డు నెట్ వర్క్ కు అందుబాటులో ఉన్న స్థలాలు స్థానిక తహశీల్దారు ఆధ్వర్యంలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలన పూర్తయి పిదప తదుపరి సమావేశంలో ఇళ్ల స్థలాలకోసం భూమి కేటాయింపుపై చర్చించడం జరుగుతుందన్నారు. ఏలూరుకు సంబంధించి ఇంతవరకు 90 ధరఖాస్తులు అందాయని ఇంకా గడువుఉన్నందున ఇంకా ధరకాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున సుమారు 7,8 ఏకరాల స్థలాన్ని అధీకూడా దీర్ఘచతురస్ర ఆకారంలోగానీ ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ హెడ్ క్వార్టర్లో ముందస్తుగా ఎకరం స్థలాన్ని గుర్తించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇదికూడా స్థానికంగా సంబంధిత జర్నలిస్టులను బాగస్వాములను చేసి స్థల గుర్తింపుకు ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు.సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు సాక్షి బ్యూరో కె. కిషోర్, ఎన్ టివి జిల్లా రిపోర్టర్ పి. దుర్గామల్లిఖార్జున్, సాక్షి టివి స్టాఫ్ రిపోర్టర్ కె. వెంకటపోతురాజు మాట్లాడుతూ జర్నలిస్టులకు అనువైన రోడ్డు కనెక్టవిటీ ఉన్న ప్రాంతంలో ఇంటి స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలకోసం ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించవలసివుందని జి.వో.లో పేర్కొనడం జరిగిందని అయితే 90:10 నిష్పత్తిలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు చేస్తే బాగుంటుందని సూచించారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ స్పందిస్తూ సంబంధిత అంశాన్ని మినిట్స్ రూపంలో ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు.సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ టి. శ్రీపూజ, ఏలూరు ఇన్ చార్జి ఆర్డిఓ గీతాంజలి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు పాల్గొన్నారు.

క్రీడలతోనే ఆరోగ్యం చినమిల్లి

నరసాపురం రూరల్,మేజర్ న్యూస్: క్రీడలతోనే యువత ఆరోగ్యంగా ఉంటారని, ఆస్తులు ఉన్న వారి కంటే ఆరోగ్యం ఉన్నవారు గొప్పవారని వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులుచినమిల్లి చంద్రశేఖర్ అన్నారు. మండలంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర పోటీలలో భాగంగా శనివారం సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశాల మేరకు క్రీడాకారులను చంద్రశేఖర్ పరిచయం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయికి చేరతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోగుత్తుల మహేష్ యూత్ అధ్యక్షులు,కడలి శ్రీను యూత్ అధ్యక్షులు, అయితం యుగంధర్.ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధి సాధ్యం

కైకలూరు, మేజర్ న్యూస్: నవరత్నకుమారి కైకలూరు వేలంపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో 8 వ. తరగతి విద్యార్థులకు సర్పంచ్ నవరత్నకుమారి ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ట్యాబ్ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు అని సాంకేతిక విద్యను అందిపుచ్చుకునే విధంగా విద్యార్థులకు ట్యాబ్ లు పంపిణీ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల బాధ్యత ముఖ్య మంత్రి తీసుకున్నారన్నారు. విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించే దిశగా రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తూ నాణ్యమైన యూనిఫామ్ టెక్స్ పుస్తకాలు నోటు పుస్తకాలు షూ లు సకల సౌకర్యాలు అందించటమే కాకుండా అమ్మ ఒడి తో విద్యార్థులకు ఆసరా,నాడు- నేడు కార్యక్రమాల ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పాఠశాలల నిర్మాణం చేస్తున్నారన్నారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దానం ప్రసాద్, పి ఎం సి చైర్మన్ వైకుంఠం లక్ష్మి, ఉపాధ్యాయులు ఎన్ మోజెస్, బి శిరీష, ఎండి అక్బర్ హుస్సేన్, మోహన్ కుమార్, బి సురేంద్ర, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు కృపాకటాక్షములు అందరిపై ఉండాలి

క్రైస్తవుల కృతజ్ఞతా ర్యాలీలో ఎమ్మెల్యే డిఎన్ఆర్

కైకలూరు, మేజర్ న్యూస్: శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఈ రోజు కైకలూరు నియోజకవర్గ పాస్టర్ల యూనియన్ ఆధ్వర్యంలో కైకలూరులోని జాన్ పేటలోని చర్చ్ నుంచి వ్యవసాయ మార్కెట్ వరకు జరుగుతున్న క్రైస్తవ కృతజ్ఞత ర్యాలీ కార్యక్రమమునకు జెండా ఊపి ప్రారంభించి , ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభువైన ఏసుక్రీస్తు యొక్క కృపాకటాక్షములు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి పాట్రిక్ పాల్, మహ్మద్ గాలిబ్ బాబు, నియోజకవర్గం పాస్టర్లు, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, యవ్వనస్తులు, విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్నఅంగన్వాడీల నిరసన

నరసాపురం,మేజర్న్యూస్ :సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె 19వ రోజుకు చేరింది.దీనిలో భాగంగా అంబేద్కర్ సెంటర్లో అంగన్వాడీలు దీక్షను కొనసాగించారు.ఈ దీక్షా శిబిరాన్ని ఉద్దేశిస్తూ సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర మంత్రులు అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అంగన్వాడి డిమాండ్స్ ను పరిష్కరించ పోగా పరిష్కరించామని ఒక్క డిమాండ్ మాత్రమే పరిష్కారం అవ్వలేదని అసత్యాలు మాట్లాడుతున్నారు. తెలంగాణ కన్నా అదనంగా ఇస్తానన్న జీతాన్ని ఎక్కడ పెంచారొ చెప్పాలని ప్రశ్నించారు.ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలను పెంచాలన్నారు.గ్రాడ్యుయేటివ్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని, లేని ఎడల అంగన్వాడి పిల్లలు తల్లులతో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు ఏ నీలిమ, జి రాజేశ్వరి,జి శ్రీలక్ష్మి,ఎస్ ఉమా కృష్ణకుమారి, రజిని,వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం రూ.10 వేలు అందజేత

ఆగిరిపల్లి,మేజర్న్యూస్: మండల పరిధి ఈదులగూడెం గ్రామానికి చెందిన 10 వ క్లస్టర్ గృహ సారధి,వేముల బాలాజీ (37) శుక్రవారం గుండెపోటుతో మరణించాడు. మృతుడు బాలాజీ కుటుంబ సభ్యులను ఈదులగూడెం వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్, పిఎసిఎస్ అధ్యక్షులు ఈలప్రోలు వెంకటసుబ్బయ్య,ఆగిరిపల్లి మండల సచివాలయం కన్వీనర్ నండూరు భాస్కరప్రసాద్, ఉమ్మడి కృష్ణ జిల్లా యాదవ సహకార సంఘం ఉపాధ్యక్షులు తేళ్ళ గంగాధరరావు లు శనివారం పరామర్శించి, వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద పదివేల రూపాయలు నగదును బాలాజీ సతీమణి అంకమ్మకు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ భీమా మిగతా రూ.90 వేలు లు త్వరలో బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని,ఇటీవల కాలంలో గృహసారధులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్సూరెన్స్ కూడా చేయించడం జరిగిందని,త్వరలో అవి కూడా వచ్చే విధంగా ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కృషి చేస్తారని, కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ, ధైర్యం చెప్పరు.ఈ కార్యక్రమంలో ఈదులగూడెం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ నాగ నాగరాజు, వాలంటీర్ పెనుముచ్చు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం

రాష్ట్ర షెడ్యూలు కులాల కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ వెల్లడి

పెదవేగి, మేజర్ న్యూస్: పెదవేగి మండలం వేగివాడలో దళిత తెలుగు ఉపాధ్యాయుడు కొత్తపల్లి రత్తయ్య ఇటీవల ఆత్మహత్య ఘటనకు దారితీసిన విషయంపై విచారణ చేపట్టడానికి శనివారం వేగివాడ సెయింట్ జోసఫ్ ఇంగ్లీషుమీడియం పాఠశాలను సందర్శించి సంబంధిత అధికారులు, పోలీసుఅధికారులు, పాఠశాల యాజమాన్యం, బాధితుడు రత్తయ్య కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర షెడ్యూలు కులాల కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ విచారణ చేపట్టారు. ఈ విచారణలో బాధితుడైన కొత్తపల్లి రత్తయ్య వేగివాడ సెయింట్ జోసఫ్ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్నాడు. డిశంబరు 10వ తేదీ 2023 న ఆత్మహత్యకు పాల్పడినాడు.దీనిపై కమీషన్ విచారణ చేపట్టిన అనంతరం బాధితుడైన రత్తయ్యకుతు. బాన్ని అన్నివిధాలాఆదుకునేలా పాఠశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని రాష్ట్ర షెడ్యూలు కులాల కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ స్కూలు యాజమాన్యాన్ని ఆదేశించారు. బాధితుడైన రత్తయ్యకు ప్రయోజనం చేకూర్చే ప్రక్రియలో జిల్లా విద్యాశాఖ అధికారి, డిఎస్పీ పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముందు ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏలూరు ఇన్ చార్జి ఆర్డిఓ గీతాంజలి, డిఇఓ శ్యామ్ సుందర్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, ఎస్సీకార్పోరేషన్ ఇడి కుముదినీసింగ్, దళిత సంఘాల నాయకులు చైర్మన్ కు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ విచారణలో ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏలూరు ఇన్ చార్జి ఆర్డిఓ గీతాంజలి, డిఇఓ శ్యామ్ సుందర్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, ఎస్సీకార్పోరేషన్ ఇడి కుముదినీసింగ్, స్కూల్ ప్రిన్సిపాల్ సిరిపుష్పం, సిఐ పి. రాజేష్, ఎంఇఓ సిహెచ్ బుద్ధవిశ్, తహశీల్దారు నాగరాజు, ఆర్ సి ఎం పీఠం వికార్ జనరల్ ,సెయింట్ జాన్స్ బీఈడీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రెవ.పి. బాల, పిటిఎల్ యు స్టేట్ ప్రెసిడెంట్ అంభేద్కర్, వైస్ చైర్మన్ బి. శ్యామ్, మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్ భాధితుని కుటుంబ సభ్యులు,దళిత నాయకులు, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి ఎత్తిపోతల పనులు వెంటనే ప్రారంభించాలి

కొయ్యలగూడెం,మేజర్న్యూస్: చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో మంగపతి దేవి పేట గ్రామం నుండి వెళుతున్న చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ వద్ద రైతులతో, గ్రామస్తులతో, ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ ద్వారా ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో వేలాది ఎకరాల పంటలకు నీరు సమృద్ధిగా ఉంటుందని అన్నారు. రైతు పండించే పంటకు సరైన నీరు అందకపోవడంతో పంట దిగుబడి తక్కువగా ఉంటుందని తెలిపారు. కాలువ పనులు ప్రారంభించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిధులను విడుదల చేయాలని కోరారు. కాలువ పనులు ప్రారంభించి 12 సంవత్సరాలు అవుతుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాలువ పనులు చురుకుగా సాగాయని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిధులు నిలుపుదల చేయడంతో కాలువ పనులు చేసే కాంట్రాక్టర్లు వారి యొక్క మిషనరీ తీసుకొని వెనుతిరికి వెళ్లిపోయారని, అప్పటినుండి కాలువ పనులు మధ్యంతరంగా నిలిచిపోయాయని, వర్షా ఆధారంపైనే ఎక్కువ పంటలు ఆధారపడి ఉన్నాయని, భూగర్భ జలాలు కూడా అడుగంటిపోయి ఉన్నాయని, కాలువ పనులు పూర్తి అయితే చుట్టుపక్కల ఉన్న భూములు అన్ని వ్యవసాయ భూములుగా మారతాయని , రైతులు రెండు పంటలు పండించుకోవచ్చని, నీరు సమృద్ధిగా ఉంటుందని భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ,ప్రభుత్వాలు , రైతే రాజు రైతే దేశానికి వెన్నెముక అని మాటలు చెప్పకుండా రైతులను కాపాడాలని , కాలువ పనులు పూర్తి చేయడం వలన ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో ఉన్న రైతాంగానికి మేలు జరుగుతుందని కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలని లేని పక్షంలో రైతులతో, కలిసి ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని , కాలువ పనులు పూర్తి చేయడానికి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ అబ్బు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న పంటలను పండించే భూములన్నీ కూడా కాలువ పైనే ఆధారపడి ఉన్నాయని, వెంటనే కాలువపనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తేలే శ్రీను, ఇళ్ల నర్సయ్య, రైతులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో నిర్వీర్యమైన పంచాయతీలు

టిడిపి ఇన్చార్జ్ ముద్దర బోయిన

ఆగిరిపల్లి,మేజర్న్యూస్:వైకాపాపాలనలోపంచాయతీలు నిర్వీర్యమ య్యాయని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామంలో 2వ రోజు శనివారం బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలకు కేంద్రం విడుదల చేసిన 14, 15 ఆర్థిక సంఘ నిధులను సీఎఫ్ఎంఎస్ ద్వారా విద్యుత్తు బిల్లుల పేరుతోరాష్ట్ర ప్రభుత్వం లాగేసుకుందని, ఇది క్రిమినల్ చర్యగా భావించి, కేంద్రానికి గ్రామ పంచాయతీ సర్పంచులు ఫిర్యాదు చేసిన,ఈ ప్రభుత్వానికి సిగ్గు రాలేదన్నారు. ఫలితంగా కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని దుస్థితిలో సర్పంచులు ఉన్నారని,గత తెదేపా పాలనలో పంచాయతీలకు స్వర్ణయుగ మన్నారు. గ్రామాల్లో పక్కా రహదారుల ఏర్పాటు చేయడంతో పాటు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరిచామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు జలసూత్రం నోజోరావు , గ్రామ సర్పంచ్ జల సూత్రం వంశీకృష్ణ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు , గ్రామ ప్రధాన కార్యదర్శి గంపా గోపి, మండల క్లస్టర్ ఇంచార్జ్ జన్నావుల రాజశేఖర్,మండల తెలుగు యువత అధ్యక్షులు గోళ్ళ రాజు, జలసూత్రం శ్రీనివాసరావు, సాడం హరి కృష్ణ,పసుమర్తి సోమయ్య గారు,శాడం రామకృష్ణ,మల్లిబోయిన నరేష్ వెంకట నారాయణ మరియు తెలుగుదేశం,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన కోర్కెలు తీర్చాలి

టిడిపి నేత వీరమల్లు

కైకలూరు,మేజర్న్యూస్:తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని కైకలూరు నియోజకవర్గం టిడిపి నాయకులు పెనుమత్స వెంకటేశ్వరరాజు (వెంకట్) వీరమల్లు నరసింహారావు తెలిపారు. శనివారం కైకలూరు తాసిల్దార్ కార్యాలయం సమీపంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేస్తున్న దీక్ష 19వ రోజుకు చేరుకోవడంతో టిడిపి నేతలు దీక్షాశిబిరంవద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ తో వెట్టిచాకిరి చేయించుకుంటూ వారి పెంచలేకపోవటం దురదృష్టకరమని అన్నారు. వెంకట్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ గత 19 రోజులుగా నిరసన దీక్ష తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే టీడీపీ అధికారంలోకి రాగానేవారిన్యాయమైన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడి వర్కర్స్ ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెనుమత్స త్రినాథ రాజు, వీరమల్లు నరసింహారావు, బొమ్మన బోయిన విజయలక్ష్మి, వీరాబత్తిన సుధా, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి గూడెంలో యువకుడు ఆత్మహత్య

చింతలపూడి, మేజర్ న్యూస్: చింతలపూడి మండలంనాగిరెడ్డి గూడెం గ్రామంలో దొరబాబు అనే వ్యక్తి ప్రాజెక్టు సమీపంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

అంగన్వాడీలు సచివాలయాల ముట్టడి

పెదవేగి మేజర్ న్యూస్: అంగన్వాడీల సమ్మె 19వ రోజు పెదవేగి మండల కేంద్రంలో సచివాలయం ముట్టడి చేశారు. 19 రోజులుగా అంగన్వాడీల సమ్మెలో తమ సమస్యలను పరిష్కరించాలంటూ వివిధ రూపాలలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని, సిఐటియు నాయకులు జె గోపి, పి ప్రసాద్ తెలియజేశారు. గ్రామస్థాయి నుండి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు వినతులను ఇస్తున్నామని, ముఖ్యమంత్రి అడ్రస్కు ఉత్తరాలు రాశామని, ప్రజాస్వామ్య పద్ధతిలో చేస్తున్న అంగన్వాడీల పోరాటం రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో అంగన్వాడీలు సమరశీలంగా పోరాడిన చరిత్ర ఉందని అంగన్వాడీల న్యాయం మైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం ఇవ్వాలని గ్రాడ్యుటి, పెన్షన్ అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఖాతరు చేయడం లేదని విమర్శించారు.

అంగన్వాడీలను ఎన్ని రోజులు రోడ్లపై కూర్చోబెడతారో, అంత నష్టం ఈ ప్రభుత్వానికి జరుగు తుందని హెచ్చరించారు.సమ్మె శిబిరం నుండి ర్యాలీగా బయలు దేరిన పెదవేగి మండలం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు టి కృష్ణవేణి, ఏ నిర్మల, వి బేబీ రాణి నాయకత్వంలో గ్రామ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయ అధికారులకు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.